క్లుప్తంగా

బీమా తక్షణ సాయం అందజేత



తక్షణ సాయం అందిస్తున్న కిల్లి కృపారాణి

నందిగాం: లఖిదాసుపురంలో బ్రెయిన్ ట్యూమర్‌తో గురువారం ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు అనుపోజు శ్రీనివాసరావు మృతి చెందడంతో కుటుంబసభ్యులను కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి శుక్రవారం పరామర్శించారు. మృతుని భార్య చంద్రకళకు వైఎస్సార్‌బీమా పథకం కింద తక్షణ సాయంగా రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్మోహనరావు, బొంగి మోహనరావు, మాదిన శ్రీదేవమ్మ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత



మృతుడి తల్లికి రూ.42 వేలు అందిస్తున్న సంఘ సభ్యులు

కాశీబుగ్గ: టెక్కలి పట్టణానికి చెందిన కిల్లి చంద్రశేఖర్ అనే ఏసీ మెకానిక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం, పలాస, టెక్కలి ఏసీ మెకానిక్ సంక్షేమ సంఘ సభ్యులు శుక్రవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.42601 స్యాం అందించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు రాజాపు జానకిరామ్, గున్నాభక్తుల సింహాచలం, పవన్‌కుమార్, పాడి శేఖర్, మర్రి వేణు, మామిడి బాలరాజు, నౌపడ ఈశ్వరరావు, నెయ్యిల రవితేజ, కుప్పిలి వెంకటేష్, నెయ్యిల భాస్కరరావు, కూన జనార్దన, తిరునగరి రవికుమార్, రాజాం బాలకృష్ణ, కూర్మారావు, లోకనాథం, యుగంధర్, ఉదయశంకర్, సాయికుమార్, శివాజీ, సురేంద్ర పాల్గొన్నారు.

మెకానిక్ కుటుంబానికి సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న సంఘ ప్రతినిధులు

ఇచ్ఛాపురం: స్థానిక షరాబువీధిలోని నిరుపేద కుటుంబానికి చెందిన బైక్ మెకానిక్ బెహర రమేష్ ఇటీవల విద్యుత్ షాక్‌కి గురై మృతి చెందాడు. ఈయన తల్లిదండ్రులు శేఖర్, కృష్ణవేణిలకు తెలగ కుల సంక్షేమ సంఘం ద్వారా శుక్రవారం రూ.21 వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో సంఘపెద్దలు కాశీపురి బాల సూర్యకుమార్, కట్టా సూర్యప్రకాశరావు, ముత్యాల శ్రీనివాసరాజు, మీనాకుమార్, జోగారావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ



క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న ఎంఈఓ

కవిటి: మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ప్రభుత్వం సమగ్రశిక్ష పథకం ద్వారా ఉచితంగా ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ మేరకు శుక్రవారం కవిటి ఎంఈఓ ధనంజయ మజ్జి ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు వీటిని అందజేశారు.

అర్హులందరినీ ఓటర్లుగా చేర్చాలి

- శని, ఆదివారాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నమోదు
- సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్

టెక్కలి:

అర్హత కలిగిన ప్రతిఒక్కరినీ ఓటరుగా చేర్చాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్ ఆదేశించారు. టెక్కలి, నందిగాం మండలాల తహసీల్దార్లు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని, ఆదివారాల్లో ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో మరణించిన వారిని తొలగించేందుకు సంబంధిత కుటుంబ సభ్యుడి నుంచి ఫారం-7 స్వీకరించాలన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓ, బీఎల్‌ఓ ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. సమావేశంలో తహసీల్దార్లు కె.ప్రవల్లి కప్రియ, పద్మావతి, ఎలక్షన్ డీటీలు అనిల్‌కుమార్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



టెక్కలి: సమీక్ష నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమార్



ఇచ్ఛాపురం రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ భరత్‌నాయక్

వజ్రపుకొత్తూరు: ఈ నెల 4, 5వ తేదీల్లో పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ల జాబితా నమోదు, సవరణలు చేపట్టాలని తహసీల్దార్ బి.అప్పలస్వామి బీఎల్‌ఓలను ఆదేశించారు.

మందస: ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, నమోదు శని,ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బి.పాపారావు తెలిపారు.

కవిటి: అన్ని గ్రామసచివాలయాల పరిధిలో ముసాయిదా ఓటర్ల జాబితాలను పొందుపరిచామని, అవసరమైన వారు మార్పులు చేర్పులు చేసుకోవాలని తహసీల్దార్ పి.శేఖర్, డీటీ రామచంద్రరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కంచిలి: ఈ నెల 4, 5 తేదీల్లో ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు అవకాశం ఇస్తూ స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఎస్. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు.

ఇచ్ఛాపురం రూరల్: గత నెల 27న ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వాలు ముసాయిదా ఓటర్ల జాబితను ప్రచురణ చేసిన నేపథ్యంలో ఈనెల 4,5 తేదీల్లో ఓటర్ల జాబితలో పేర్లు నమోదు, తొలగింపులు, సవరణల కోసం బీఎల్‌ఓలు అందుబాటులో ఉండాలని పలాస ఆర్డీఓ డాక్టర్ భరత్ నాయక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, గ్రామ సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ ఎస్. గురుప్రసాద్, ఎన్నికల డీటీ బి.శ్రీహరి, సీఎస్‌డీటీ కె.సంతోష్ పాల్గొన్నారు.

గ్రిగ్స్ పోటీల ఎంపికలు నేడు

వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్నం జోన్ స్థాయి గ్రిగ్స్(వాలీబాల్, ఖోఖో) పోటీలకు క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు ఎంఎస్‌ఓలు చంద్రశేఖర్, పైల గజేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9618426140, 9490901190 నంబర్లను సంప్రదించాలని కోరారు.

బెల్లుపటియాలో వైద్య శిబిరం

మందస: మండలంలోని బెల్లుపటియాలో శుక్రవా రం జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ డొక్కరి దానయ్య, వైద్యులు, ఆఫ్తామిలిక్ ఎస్.కాంతారావు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి



సోంపేట: బారువ సీహెచ్‌సీ ఆవరణలో ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ కె.బాలకృష్ణ వైద్యులు పి.దుర్యోధన, జి.హేమంత్‌కుమార్, నరసింహా, ఇందు సింహా, సూర్య, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సంతబొమ్మాళి: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ సీపీ నాయకులు దువ్వాడ వాణి అన్నారు. చిన్నతుంగం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు దువ్వాడ హైందవి, తంగి బాబురావు, ఎస్.బీమారావు, పి.రామకృష్ణ, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న దువ్వాడ వాణి

కులగణనకు కేబినెట్ ఆమోదం హర్షనీయం

టెక్కలి: రాష్ట్రంలో కులగణనకు కేబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని, దీనిని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు(డీసీసీ) డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కుల గణన వల్ల అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. ఇదే నిర్ణయాన్ని దేశ వ్యాప్తంగా అనుసరించాలని కోరారు.కులగణనకు శ్రీకారం చుట్టిన సీఎం జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఏడుగురు ఎంపిక

ఇచ్ఛాపురం: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి తిరుపతిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు అండర్-19 విభాగంలో ఇచ్ఛాపురం నుంచి ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు కోచ్ బత్తుల రామారావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సాగర్ బెహర, గోవింద్ బెహర, రామ్‌బెహర, సింహాచలం బెహర, నిరాకర్ బెహరలకు ప్రిన్సిపల్ రవిశంకర్, జిల్లా స్విమ్మింగ్ కోచ్ సుభాన్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, అథ్లెటిక్స్ సంఘం, క్రీడాకారులు అభినందనలు తెలిపారు.



క్రీడాకారులను అభినందిస్తున్న కోచ్ సుభాన్ తదితరులు

ల్యాండ్ సీలింగ్ భూమి పరిశీలన

ఇచ్ఛాపురం రూరల్: వివాదాస్పదంగా మారిన ఈదుపురంలోని సర్వే నెంబర్ 399లో 30 సెంట్ల ల్యాండ్ సీలింగ్ భూమిని శుక్రవారం పలాస ఆర్డీఓ డాక్టర్ భరత్ నాయక్ పరిశీలించారు. బాధితులు, ఫిర్యాదుదారుల సమక్షంలో రికార్డులు పరిశీలించాక సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. ఆయన వెంట తహసీల్దార్ సదాశివుని గురుప్రసాద్, మండల సర్వేయర్ తవిటినాయుడు, వీఆర్వో సుందరరరావు ఉన్నారు.





బ్రాహ్మణతర్లా ఉపాధ్యాయునికి అమెరికా పురస్కారం



మధుబాబుకు అమెరికాలో సత్కారం

పలాస: బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎ.మధుబాబుకు అమెరికా దేశ రాజధాని వాషింగ్టన్ డీసీలోని ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఎక్స్ఛేంజి ప్రోగ్రాంలో భాగంగా ఫుల్ బ్రైట్ టీచింగ్ ఎక్సలెన్స్ అచీవ్‌మెంట్ పురస్కారం లభించింది. ఈ మేరకు ఆ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రాజెక్టు డైరెక్టరు జోనాథన్ ఐరెక్స్ నుంచి మధుబాబు అవార్డు అందుకున్నారు. ఉపాధ్యాయుడిని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కోటబొమ్మాళి: డోల గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కోటబొమ్మాళి తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న శివ రామకృష్ణకు గాయాలయ్యాయి. శుక్రవారం విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై స్వగ్రామం డోల నుంచి బయలుదేరి వస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి పడిపోవడంతో ఈ ఘటన జరిగింది. ఆర్‌ఐని నరసన్నపేటలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

30 మందికి దుస్తుల వితరణ



దుస్తులు, పండ్లు పంపిణీ చేస్తున్న నీల రమేష్

కంచిలి:మండపల్లిలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో 30 మంది అనాథలకు పూర్ణ శాసనాం గ్రామానికి చెందిన దాత నీల రమేష్ ఉన్ని దుస్తులు పంపిణీ చేశారు. ఆశ్రమ ఆవరణలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వస్త్రాలతోపాటు పండ్లు పంచిపెట్టారు.

బస్సుయాత్ర విజయవంతం చేయండి

కాశీబుగ్గ: పలాసలో ఈ నెల 5న జరగనున్న సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం చేయాలని పట్టణ అధ్యక్షుడు సనపల సింహాచలం, సచివాలయ కన్వీనర్ బడగల బళ్లయ్యనాయుడు, అంబటి ఆనందరావు, బళ్ల శ్రీనివాసరావు, సుడియా సురేష్, తంగుడు కనకరాజు కోరారు. ఈ మేరకు శుక్రవారం పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో పర్యటించి ప్రచారం చేపట్టారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాశీబుగ్గ: కె.టి.రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎస్.భూషణ్ ఒక ప్రకటనలో తెలిపారు. పాత జాతీయ రహదారి, పూజారి వీధి, వేంకటేశ్వర కాలనీ, శ్రీనివాసనగర్, ఎంపీడీఓ కార్యాలయ ప్రాంతం, పండా క్వార్టర్స్, రోటరీనగర్, నెహ్రూనగర్, నెమలి నారాయణపురం, రెంటికోట, మేధాస్కూల్, మూడు రోడ్లు కూడలి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

పాఠశాలకు టెలివిజన్ వితరణ

సంతబొమ్మాళి: మండలంలోని పెద్దతుంగాం ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన అంగ జగ్గయ్య, లక్ష్మి దంపతుల కుమారుడు మోహన్‌రావు శుక్రవారం టీవీ వితరణగా అందించారు. సర్పంచ్ ఎస్.గోవిందరావు సమక్షంలో మండల విద్యా శాఖాధికారులు జె.చిన్నవాడు, అర్జునుడు చేతుల మీదుగా పాఠశాల సిబ్బందికి టీవీ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.ఫాల్గుణరావు, తంగి బాబూరావు, రమణ పాల్గొన్నారు.



టీవీ అందజేస్తున్న అంగ మోహన్‌రావు

పలాసలో సినిమా సందడి

కాశీబుగ్గ: స్థానిక హరిశంకర్ థియేటర్ వద్ద శుక్రవారం నరకాసుర సినిమా విడుదల సందర్భంగా కేక్ కట్ చేసి సందడి చేశారు. ఈ చిత్రంలో పలాసకు చెందిన గార రాజారావు బృందం నటించడం విశేషం. కార్యక్రమంలో పలాస వైశ్య సంక్షేమ సంఘ గౌరవ అధ్యక్షుడు మల్లా భాస్కరరావు, వైఎస్సార్ సీపీ సచివాలయాల కన్వీనర్ బడగల బళ్లయ్యనాయుడు, పార్టీ పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి, పినకాన ముకుంద పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న నాయకులు, అభిమానులు

లాభదాయకంగా చేపపిల్లల పెంపకం

టెక్కలి: చేప పిల్లల పెంపకంతో గిరిజనులకు ఆర్థికంగా చేయూత కలుగుతుందని లింగాలవలస సర్పంచ్ సంపతిరావు లక్ష్మి అన్నారు. ఐటీడీఏ సబ్ ప్లాన్‌లో భాగంగా శుక్రవారం గిరిజనులకు చేప పిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాఘవరావు, మత్స్యశాఖ సహాయకులు బి.మధుబాబు, పంచాయతీ కార్యదర్శి పి.రవికుమార్‌రెడ్డి,వలంటీర్లు పాల్గొన్నారు.



